**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.06.2018.**

# జక్కంపూడి వై.యస్.ఆర్ కాలనీ కేసులో నిందితుల అరెస్టు, లోతైన విచారణ కొరకు సంయుక్త కమీషనర్ నియామకం

వై.యస్.ఆర్ కాలనీలో ఉంటున్న ఒక యువతి ఇచ్చిన ఫిర్యాదిపై త్వరితముగా విచారణ చేసి ఒక యువతిని, లైంగిక వేధింపులకు గురి చేసిన శోభారాణి మరియు సతీష్ అనే ఆటోడ్రైవర్‌ను ఈ రోజు అరెస్టు చేయడం జరిగింది.

ఈ కేసులో విషయాలను మరియు ఆ కేసులో జరుగుతున్న సంఘటనలను మరింత సమగ్రంగా దర్యాప్తు చేయుటకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్, సంయుక్త కమీషనర్ శ్రీ కాంతీ రాణా టాటా గారిని నియమించడం జరిగింది.

ప్రత్యేక విచారణా అధికారి అయిన సంయుక్త పోలీస్ కమీషనర్ ఈ రోజు వై.యస్.ఆర్ కాలనీ నందు పర్యటించి సంఘటన జరిగిన ఇంటి చుట్టుప్రక్కల విచారణ చేశారు. విచారణలో పలు విషయాలు చుట్టుప్రక్కల వారు శోభారాణి ప్రవర్తనపై వచ్చిన పలువురు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈకేసులో పలు చర్యలు తీసుకోబడ్డాయి.

బాధితురాలైన మహిళకు వైద్య పరిక్షలు చేసి రిహెబిలిటేషన్ హోమ్‌కు తరలించడం జరిగింది.

స్థానికులు కొంత మంది గతంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శోభారాణిపై ఇదే తరహాలో ఫిర్యాదులు ఇచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వచ్చిన ఆరోపణలపై కూడా శాఖాపరమైన విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

వై.యస్.ఆర్ కాలనీ, జక్కంపూడి నందు, పలు మార్లు కార్డెన్ అండ్ సెర్చ్‌లు చేయటం జరిగింది. అంతే కాకుండా ఇక్కడ జరిగే ఎటువంటి చిన్న సంఘటన అయినా కూడా వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకోవటానికి పోలీస్ ఔట్‌పోస్టు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి ఏర్పాట్లు వల్ల కాలనీలో దొంగతనాలు మరియు ఇతరత్రా అసాంఘీక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి, అంతే కాకుండా ఈ ఏరియాలో తిరిగే కుర్రాళ్ళకు పలు కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి వారు సన్మార్గంలో తమ భవిష్యత్తు బాటలు వేసుకోవటానికి దోహద పడటం జరిగింది.

ప్రస్తుత కేసులో విషయాన్ని బయటకు రానికుండా కొంత మంది సెటిల్ చేయ్యటానికి వచ్చిన వార్తా కథనాలపై విచారణ జరిపి బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటాము.

ఈ కేసులో యువతిని వ్యభిచార గృహానికి తరలించటంలో ప్రధాన భూమిక నిర్వహించిన ఆటోడ్రైవర్ లాంటి వారిపై దృష్టి సారించి, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి.

ఈ కేసును మరింత లోతుగా విచారించి నిందితుల చేతిలో ఇబ్బందులకు గురయిన వారిని విచారించి, నిందితులపై ఇంకా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము.

ఇటువంటి సామాజిక రుగ్మతలు తమ దృష్టికి వస్తే వెంటనే డైల్ 100కు సమాచారం ఇవ్వవలసినదిగా కోరుచున్నాము. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియ జేస్తున్నాము.

---xx---